ప్రజాశక్తి

మంగళవారం 29 ఆగస్టు 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

మాట్లాడుతున్న బిసిసిఐ అధ్యక్షులు రోజర్ బిన్నీ

పదేళ్లలో ఎసిఎ దేశానికి రోల్‌మోడల్

వార్త మెయిన్‌లో..

అమరవీరుల స్ఫూర్తితో..

మరో విద్యుత్ పోరాటం

సిపిఎం మాజీ ఎంపీ మధు, వామపక్ష పార్టీల నేతల పిలుపు

విద్యుత్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ మధు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం) బషీర్‌భాగ్ విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో మరో విద్యుత్ పోరాటానికి ప్రజలు సిద్ధం కావాలని సిపిఎం, సిపిఐ, ఇతర వామపక్ష పార్టీల నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. నాటి విద్యుత్ పోరాటంలో అశువులుబాసిన అమరవీరుల సంస్మరణ దినాన్ని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద సోమవారం వామపక్ష పార్టీలు నిర్వహించాయి. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకు సిపిఎం రాష్ట్ర పూర్వ కార్యదర్శి, మాజీ ఎంపీ పి.మధు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నాడు చంద్రబాబు ప్రపంచ బ్యాంకు నుంచి భారీగా అప్పులు తెచ్చి ప్రజలపై భారాలు వేసే సంస్కరణలను అమలు చేసాడని, అందులో భాగమే విద్యుత్ ఛార్జీల పెంపు అని గుర్తుచేశారు. నాటి విద్యుత్ పోరాటాన్ని మిగతా 2లో..

దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న కెఎ.పాల్

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం కెఎ.పాల్ దీక్ష

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటుపరం చేయకుండా ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలంటూ ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ.పాల్ ఆశీలుమెట్టలోని కెఎ.పాల్ ఫంక్షన్ హాలు ప్రాంగణంలో సోమవారం సాయంత్రం ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ ప్రయత్నాలను నిలిపివేస్తామని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉక్కు త్యాగాలను పక్కనపెట్టి కేంద్రం ప్రయివేటీకరణకు ముందుకెళ్లడం సరి కాదన్నారు. లక్షల కోట్ల విలువైన భూములు కలిగిన ప్లాంటును తక్కువ ధరకే అదానీకి విక్రయించడానికి ప్రయత్నిస్తున్న మోడీ చర్యలను ప్రజలు వ్యతిరేకించాలన్నారు. గుజరాత్ మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

మరో విద్యుత్ పోరాటం

సిపిఎం, సిపిఐ, ఇతర వామపక్ష పార్టీలు పెద్దఎత్తున నడిపాయన్నారు. నాటి పోరాటంలో ప్రజలు అనేక రూపాల్లో తమ నిరసన తెలియజేసినా చంద్రబాబు దిగిరాకపోవడంతో 2000 ఆగస్టు 28న ఛలో హైదరాబాద్‌కు పిలుపునిస్తే ప్రజలు తండోపతండాలుగా వచ్చి పోరాటంలో పాల్గొన్నారన్నారు. ఆ నాటి ప్రభుత్వం పోలీసులను పెట్టి బాష్పవాయువు, నీటి ఫిరంగులను ప్రయోగించి, చివరకు కాల్పులు జరిపిందన్నారు. ఆ ఘటనలో ఎస్.రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిలు నేల కొరిగారన్నారు. అనంతర కాలంలో టిడిపి పదేళ్ల అధికారాన్ని కోల్పోయిందని గుర్తుచేశారు. విద్యుత్ పోరాటంలో వైఎస్.రాజశేఖర్ రెడ్డి కూడా పాల్గొనడంతో తరువాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిదేళ్ల కరెంటు ఛార్జీలు పెంచలేదన్నారు. 2014లో రాష్ట్రం విడిపోయాక చంద్రబాబు అధికారంలోకి వచ్చినా కరెంటు జోలికి పోలేదన్నారు. కానీ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కేంద్ర బిజెపితో జతకట్టి అడ్డగోలుగా విద్యుత్ రంగాన్ని ప్రైవేట్‌పరం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు తెలియకుండానే ఐదు రకాల ఛార్జీలను పెంచి నడ్డివిరుస్తోందని తెలిపారు. కేవలం అంబానీ, అదానీల లాభాల కోసం వారికి విద్యుత్ రంగాన్ని కట్టబెట్టి స్మార్ట్‌మీటర్లు తేవడం, ఛార్జీలు పెంచడం వంటి చర్యలకు పూనుకుంటోందని తెలిపారు. కరెంటును చౌకగా ప్రైవేట్‌వారికి అమ్మి అధిక ధరకు మన అవసరాల కోసం వారి దగ్గర కొనడం సిగ్గుమాలిన పని అని విమర్శించారు. తక్షణమే విద్యుత్ సంస్కరణలను రద్దు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, డాక్టర్ బి.గంగారావు, నాయకులు విఎస్.పద్మనాభ రాజు, పి.మణి, ఎం.సుబ్బారావు, నాయుడు, చంద్రమౌళి, సిపిఐ నాయకులు రెహ్మాన్, మన్మధరావు, క్షేత్రపాల్, చంద్రశేఖర్, బేగం పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం కెఎ.పాల్ దీక్ష

రౌడీలతోనే దేశం వినాశనమవుతుందని ప్రజలు గ్రహించాలని, క్విట్ మోడీని దేశ ప్రజలు అమలు చేయాలని అన్నారు. ప్రయివేటీకరణ నిలిపివేస్తున్నట్లు ప్రకటన చేసేంత వరకు పోరాటాన్ని కొనసాగిస్తానన్నారు. పాల్‌కు మద్దతుగా 30 మంది శిబిరంలో కూర్చున్నారు.

విజయానందంలో జివిఎంసి క్రికెట్ జట్టు సభ్యులు

జివిఎంసి క్రికెట్ జట్టు అద్భుత విజయం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జింక్ మైదానంలో జివిఎంసి, ఇన్‌కమ్ ట్యాక్స్ జట్ల మధ్య సోమవారం జరిగిన విడిసిఎ ఇనిస్టిట్యూషన్స్ పూల్ సి మ్యాచ్‌లో జివిఎంసి జట్టు 157 పరుగుల భారీ విజయం సాధించింది. మొదటగా బ్యాటింగ్ చేసిన జివిఎంసి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో కేవలం 3 వికెట్లు మాత్రమే నష్టపోయి 196 పరుగుల భారీ స్కోరు చేసింది. ఆ జట్టులో ప్రశాంత్ 102, నరేష్ 22, రామ్ సతీష్ 21 పరుగులు చేశారు. అనంతరం బరిలోకి దిగిన ఇన్‌కమ్ ట్యాక్స్ జట్టు 12.5 ఓవర్లలో కేవలం 39 పరుగులు మాత్రమే చేసి ఆలౌటయ్యింది. జివిఎంసి తరపున సుబ్రమణ్యం 4, కెప్టెన్ శివ 2, త్రినాధ్ 2 వికెట్లు తీసి విజయంలో ముఖ్య భూమిక వహించారు. జివిఎంసి జట్టును, ముఖ్యంగా సెంచరీ సాధించిన ప్రశాంత్‌ను జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు, టీమ్ మేనేజర్ సన్నీ అభినందించారు.

వ్యవహారిక భాషోద్యమానికి ఊతం గిడుగు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వ్యవహారిక భాషోద్యమానికి ఊతం గిడుగు రామ్మూర్తి పంతులని పలువురు వక్తలు అన్నారు. ఆంధ్ర విశ్వ కళాపరిషత్, తెలుగు విభాగం ఆధ్వర్యంలో కళా ప్రపూర్ణ గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్న తరుణంలో 'గిడుగు రామ్మూర్తి జీవితం, రచనలు - సమాలోచన' అనే అంశంపై సోమవారం సమావేశం నిర్వహించారు. ఎయు తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆచార్య జి.యోహాన్ బాబు, ఆచార్య వెలమల సిమ్మన్న, డాక్టర్ బూసి వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఉల్లాసం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం పెరుగుతుందని విశాఖపట్నం పోస్టల్ సీనియర్ సూపరింటెండెంట్ జె.ప్రసాద్ బాబు పేర్కొన్నారు. జాతీయ క్రీడా వారోత్సవాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్ ఆదేశాల మేరకు విశాఖపట్నం పోస్టల్ డివిజన్, ఆర్ఎంఎస్, పోస్టల్ రీజినల్ ఆఫీస్ ఉద్యోగులు సోమవారం 5కె నడక చేపట్టారు. వుడా పార్క్ నుంచి ఆర్‌కె.బీచ్‌లోని ఎన్‌టిఆర్ విగ్రహం వరకు.. తిరిగి వుడా పార్క్ వరకూ ఈ కార్యక్రమం సాగింది.

ఆర్‌జి క్రియేషన్స్ బ్యానర్‌లో త్వరలో సినిమా

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఆర్‌జి క్రియేషన్స్ బ్యానర్‌పై త్వరలో లవ్, కామెడీ, ఎంటర్ టైనర్ సినిమాను, కొత్త నటీనటులతో నిర్మిస్తున్నట్లు దర్శకుడు రాము గుడివాడ తెలిపారు. సోమవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్‌జి క్రియేషన్స్ ప్రొడక్షన్ నెంబర్ -1 బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

నిర్మాణ లోపంతోనే కూలిన బస్ బే

ప్రజాశక్తి - కలెక్టరేట్ : సెంట్రల్ పార్కు ఎదురుగా ఆర్‌టిసి కాంప్లెక్స్ దక్షిణం వైపున నిర్మించిన బస్ బే ప్రారంభానికి ముందే కూలిపోవడానికి నిర్మాణ లోపాలే కారణమని వామపక్ష పార్టీల నేతలు అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, తదితరులు కూలిపోయిన బస్సు బే ప్రాంతాన్ని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర వ్యాపితంగా జివిఎంసి నిధుల నుంచి రూ.4 కోట్లు 62 లక్షలు ఖర్చు పెట్టి, ప్రచారార్భాటాలతో కట్టిన బస్ బేల్లో అవినీతి చోటుచేసుకుందన్నారు. బస్ బే కూలిపోవడానికిగల కారణాలపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వామపక్ష నాయకులు వై.కొండయ్య, దేవా, ఆర్‌కెఎస్‌వి.కుమార్, ఎస్‌కె.రెహమాన్, ఎం.సుబ్బారావు, కె.సత్యనారాయణ, పి.కృష్ణారావు, ఆర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కూలిన బస్ బే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న వామపక్ష పార్టీల నాయకులు

టిడిపి ఆధ్వర్యాన నిరసన

ప్రజాధనాన్ని వైసిపి ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని టిడిపి జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆరోపించారు. సెంట్రల్ పార్క్ ఎదురుగా ఆదివారం కూలిపోయిన బస్ బే వద్ద సోమవారం సాయంత్రం టిడిపి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే, పార్టీ దక్షిణ ఇన్‌ఛార్జి గండి బాబ్జి, భీమిలి ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు, ఉత్తర ఇన్‌ఛార్జి చిక్కాల విజయ్ బాబు, పుచ్చా విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని ధర్నా

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో సోమవారం ఆర్‌టిసి కాంప్లెక్స్ అవుట్ గేట్ నుంచి గురజాడ జంక్షన్ మీదుగా వందలాది మందితో జివిఎంసి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు కె.మల్లయ్య, ప్రధాన కార్యదర్శి పి.లక్ష్మి, మురికివాడల నివాసుల సంఘం కార్యదర్శి ఇ.లక్ష్మి, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.లక్ష్మి, అరుణోదయ మహిళా సంఘం కార్యదర్శి కె.నిర్మల, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులు పాల్గొన్నారు.

కుటుంబ కథా చిత్రం 'మిస్ శెట్టి - మిస్టర్ పొలిశెట్టి'

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మిస్ శెట్టి - మిస్టర్ పొలిశెట్టి సినిమా బృందం సోమవారం విశాఖలో సందడి చేసింది. ఈ సినిమా సెప్టెంబర్ 7న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో విడుదల కానుందని నిర్వాహకులు తెలిపారు. ఆ సినిమా ప్రమోషన్‌లో భాగంగా వారు విశాఖ చేరుకున్నారు. అనంతరం చిత్ర బృందం హోటల్ గ్రీన్ పార్క్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హీరో నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ జాతిరత్నాలు సినిమా తరువాత మళ్ళీ విశాఖ వచ్చానని అన్నారు. మిస్ శెట్టి - మిస్టర్ పొలిశెట్టి కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రమని తెలిపారు. చిత్ర దర్శకుడు, రచయిత పి.మహేష్ బాబు, హీరోయిన్ అనుష్క తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో ఒసి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : జాతీయ స్థాయిలో ఒసి కార్పొరేషన్ ఏర్పాటుకు తాను కృషి చేస్తానని ఒసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జి.కరుణాకర రెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని ఓ హోటల్‌లో కరుణాకరరెడ్డి జన్మదిన వేడుకలను ఒసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని రెడ్డి, కమ్మ, వైశ్య, బ్రాహ్మణ, కాపు తదితర అగ్రకులాల్లోని పేదల అభివృద్ధికి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షించదగిన విషయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి, రెడ్డి జెఎసి నాయకులు సత్యనారాయణ రెడ్డి, బాల బ్రహ్మరెడ్డి పాల్గొన్నారు

జగనన్నకు చెబుదాం
అర్జీలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - కలెక్టరేట్, ఎంవిపి.కాలనీ : జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం దరఖాస్తుల పరిష్కారంపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.

వినతుల వెల్లువ

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 190 విజ్ఞప్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, ఆర్‌డిఒ హుస్సేన్ సాహెబ్, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు. జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 65 అర్జీలు వచ్చాయి. ఇక్కడ నిర్వహించిన కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ సాయికాంత్ వర్మ పాల్గొన్నారు. నగర పోలీస్ కమిషనర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన స్పందనకు 61 ఫిర్యాదులు అందాయి.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE COURT: VIZIANAGARAM
E.A.183/2022 IN E.P.90/2017 IN O.S.392/2015

Between:
Sunkari Ravanamma and other ....Claim petitioners
And:
Balla Kurma Rao and 3 others....Respondents
To
1. Adapa Arundhathi, W/o.late Vyankateswara Rao R/o.Flat No.202, Eswar Heritage, Near Chaitanya Girls Hostel, Kommadi, Visakhapatnam Municipal Corporation - 530 041. (J.Dr.No.1)
2. Adapa Seshu Kumar, S/o. late Vyankateswara Rao Employee of Geetham College, Rest ditto - (J.Dr.No.2)
3. Smt.Kona Suneetha, W/o.Kishore, Rest dtto - (J.Dr.No.3)

NOTICE

Please take notice that the above matter posted to **06-09-2023** before the Hoonourable Principal Senior Civil Judge Court, Vizianagaram All of you have to appear before the said Court personally or through an Advocate with your documents on which you are relying. Failing which the Honourable Court hear the matter in your absence and pass necessary orders.

K.Phalguna Rao
Advocate & Ex. Govt. Pleader
Vizianagagarm
Cell: 9440192549

VIZIANAGARAM
Dt.28-08-2023

ఘనంగా రోజ్ ఘర్ మేళా

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల భర్తీకి చేపట్టిన రోజ్ ఘర్ మేళా ఎనిమిదో విడత కార్యక్రమం నగరంలోని సాగరమాల కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా కేంద్ర రసాయనాలు, ఎరువులు శాఖ మంత్రి భగవంత్ ఖూబా హాజరయ్యారు. నూతనంగా ఉద్యోగాలకు ఎంపికైన 293 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అక్టోబర్ నుంచి ఇప్పటి వరకూ సుమారు పది లక్షల మందికి నియామకాలు కల్పించామన్నారు. కార్యక్రమంలో బిజెపి రాజ్యసభ ఎంపి జివిఎల్.నరసింహారావు, సిఐఎస్ఎఫ్ డిఐజి ఎం.నందన్, సిఐఎస్ఎఫ్ కమాండెంట్లు మహమ్మద్ హనీఫ్, సతీష్ కుమార్, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ కార్యదర్శి టి.వేణుగోపాల్ పాల్గొన్నారు.

నియామక పత్రం అందజేస్తున్న కేంద్ర మంత్రి భగవంత్ ఖూబా

తాటిపూడి- సీతంపేట రోడ్డును పునరుద్ధరించాలి

జివిఎంసి వద్ద ఆందోళనలో బాధిత గ్రామాల ప్రజలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విజయనగరం జిల్లా తాటిపూడి రిజర్వాయర్ నుంచి సీతంపేట, తాటిపూడి కాలనీ వరకూ ఉన్న తొమ్మిది కిలోమీటర్ల రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో 20 గ్రామాల ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, జివిఎంసి పరిధిలో ఈ రోడ్డు ఉన్నందున తక్షణం ఈ రోడ్డును జివిఎంసి వారు పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఎపి రైతు సంఘం విజయనగరం జిల్లా కమిటీ ఆధ్వర్యాన బాధిత గ్రామాల రైతులు, ప్రజలు ధర్నా నిర్వహించారు. సిపిఎం ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి.గంగారావు, ఎపి రైతు సంఘం విజయనగరం జిల్లా అధ్యక్షులు బుద్ధరాజు రాంబాబు నాయకత్వంలో అక్కడ నుంచి ర్యాలీగా జివిఎంసి ప్రధాన కార్యాలయానికి వెళ్లి స్పందనలో కమిషనర్‌కు, మేయర్‌కు వినతిపత్రాలు సమర్పించారు.

ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ విశాఖపట్నం నగర ప్రజల తాగునీటి అవసరాల కోసం 50 ఏళ్ల క్రితం తాటిపూడి రిజర్వాయర్‌ను నిర్మించారన్నారు. అక్కడ నుంచి విశాఖ నగరం వరకు పైపులైను ఏర్పాటు చేశారని, ఇందుకు అవసరమైన భూములను ఈ ప్రాంతంలోని ఎస్.కోట, గంట్యాడ మండలాలకు చెందిన మధుపాడ, ముసిడిపల్లి, చినకండిపల్లి, విశ్వనాధపురం, భీమవరం, కృష్ణాపురం గ్రామాల నుంచి సేకరించారని చెప్పారు. ఆ సమయంలో జివిఎంసి వారు సీతంపేట నుంచి తాటిపూడి కాలనీ వరకు 9 కిలోమీటర్లు పొడవున తారు రోడ్డు నిర్మించారని చెప్పారు. అది ఆయా గ్రామాల ప్రజలందరికీ ఎంతో ఉపయోగంగా ఉండేదన్నారు. ఆ రోడ్డు ఇప్పుడు శిథిలావస్థకు చేరిందని తెలిపారు. డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ జివిఎంసి పరిధిలో ఈ రోడ్డు ఉన్నందున తక్షణం రోడ్డును జివిఎంసి నిధులతో పునరుద్ధరణ చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మద్దిల రమణ, గౌరి నాయుడు, రాయవరం సత్యం, లోకవరపు ఆదినారాయణ, మధుపాడ సర్పంచ్ కిలపర్తి శ్రీరామ్మూర్తి, వై.జోగినాయుడు, కరగాని సురేష్, బి.రవి పాల్గొన్నారు.

సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి:మండల కేంద్రాల్లో జరిగే స్పందనకు వచ్చే ఫిర్యాదులు వేగంగా పరిష్కరించేలా పర్యవేక్షించాలని ప్రత్యేక అధికారులను కలెక్టర్ రవి పట్టన్ శెట్టి సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల కేంద్రాల్లో జరిగిన స్పందనలో సమస్యల పరిష్కారంలో సరైన స్పష్టత ఉండేలా మండల ప్రత్యేక అధికారులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. స్పందనకు 306 అర్జీలు వచ్చాయి. కలెక్టర్‌తో పాటు ఎం జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి స్మరణ్ రాజ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ డి అనిత అర్జీలు స్వీకరించారు.

పాలవెల్లువ పనులు వేగవంతం
- కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి : జిల్లాలో చేపట్టిన పాలవెల్లువ రెండో దశ పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. ముందుగా సర్వే పనులు 80 శాతం పూర్తి చేయాలన్నారు. పాడి ప్రాంతాలను, సేకరణకు అనుకూలంగా ఉన్న ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. పాలవెల్లువతో పాడి రైతులకు వచ్చే ఉపయోగాలను తెలియజేయాలన్నారు. పాల సేకరణ కేంద్రాల్లో సమర్థులైన ఏజెంట్లను గుర్తించి నియమించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ ప్రసాద్ రావు, డిఆర్డిఏ పిడి లక్ష్మీపతి, జిల్లా కోపరేటివ్ అధికారి కిరణ్‌కుమారి, ఎంపీడీవోలు, వెటర్నరీ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఎంపీ ఎంవివికి ఘన సత్కారం

ఎంపీ ఎంవివిని సత్కరిస్తున్న కార్పొరేటర్ లీలావతి, శ్రీను

ప్రజాశక్తి-సీతమ్మధార : విశాఖ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్తగా నియమితులైన విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణను 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ళ లీలావతి, ఆ వార్డు వైసిపి సీనియర్ నాయకుడు ఆళ్ల శ్రీను దంపతుల ఆధ్వర్యంలో ఎంపి కార్యాలయంలో సోమవారం ఘనంగా సన్మానించారు. 42వ వార్డు వైసిపి నేత ఆళ్ళ గోపి, నాయకులుపాల్గొన్నారు.

ఎంవివికి పలువురి అభినందన

ఆరిలోవ :వైసిపి తూర్పు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్తగా నియమితులైన ఎంపి ఎంవివి సత్యనారాయణను 13వ వార్డు రామక్రిష్ణాపురం బిఆర్ అంబేద్కర్ గ్రామ అభ్యుదయ సంఘం అధ్యక్షుడు వంక బాబూరావు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సభ్యులు మర్యాదపర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎంవివిని దుశ్శాలువాతో సత్కరించారు. కాలనీ నాయకులు కాకర గోవిందు, బేబీ, వెంకటేశ్వరరావు, వీరబాబు, శ్రీధర్, నాయుడు ఉన్నారు. అలాగే వైసిపి తూర్పు సమన్వయకర్త ఎంపి ఎంవివి సత్యనారాయణను 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.

ల్యాండ్ పూలింగ్‌లో అవకతవకలపై విచారణ

టిడిపి ఆధ్వర్యాన కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి: ల్యాండ్‌పూలింగ్ భూములు కోల్పోయిన పేదలకు స్థలాలు కేటాయించాలని మాజీ ఎమ్మెల్యే, అనకాపల్లి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జ్ పీలా గోవింద సత్యనారాయణ డిమాండ్ చేశారు. ల్యాండ్‌పూలింగ్‌లో జరిగిన అక్రమాలపై ఇతర జిల్లా అధికారులతో విచారణ జరిపి బాధ్యులపై చర్య తీసుకోకపోతే వచ్చే సోమవారం కలెక్టరేట్ వద్ద బాధితులతో కలిసి ధర్నా చేపడతానని హెచ్చరించారు. ల్యాండ్ పూలింగ్ బాధితులతో కలిసి ఆయన సోమవారం స్పందనలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ల్యాండ్‌పూలింగ్ జాబితాలో అనర్హుల పేర్లు వుండడంపై విచారణ చేపట్టాలన్నారు. మంత్రి గుడివాడ అమర్‌నాథ్ భూ అక్రమాలకు, ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు సూత్రధారి అని విమర్శించారు. భూ ఆక్రమణలకు సహకరిస్తున్న ఆర్‌డిఓ, అనకాపల్లి తహాశీల్దార్, డిప్యూటీ తహాశీల్దార్, కశింకోట తహాశీల్దార్‌ను సస్పెండ్ చేయాలని కోరారు. భూములు కోల్పోయిన రైతుల పేర్లు తప్పించి వైసిపి కార్యకర్తల పేర్లు నమోదు చేశారని ఆరోపించారు. కశింకోట మండలం విస్సన్నపేట సర్వే నెంబర్ 195-2లోని భూములను పరిశీలించాలని కలెక్టర్‌ను పీలా కోరారు.

బాధితులతో కలెక్టరేట్‌కు విన్నవించేందుకు వచ్చిన పీలా

దిబ్బపాలెంలో అదానీ ఈవెనింగ్ ఎడ్యుకేషన్ సెంటర్

ఈవినింగ్ సెంటరులో విద్యార్థులు

ప్రజాశక్తి -గాజువాక: అదానీ గంగవరం పోర్ట్ సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా మొట్టమొదటి అదానీ ఈవెనింగ్ ఎడ్యుకేషన్ సెంటర్‌ను దిబ్బపాలెం ఎంపిపి స్కూల్‌లో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పోర్టు ప్రతినిధి మాట్లాడుతూ, విద్యార్థుల హాజరు, సమర్థవంతమైన అభ్యాసాన్ని పెంచడం, విద్యలో ఉత్తమ ప్రదర్శన కనబరచడం కోసం పార్టిసిపేటింగ్ లెర్నింగ్ పద్ధతులు అవలంభించడానికిఈ కేంద్రం ద్వారా ఈ ఏడాది 200 మందికి తర్ఫీదు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. సమాజాభివృద్ధి పట్ల అదానీ సంస్థలకు ఉన్న నిబద్ధతలో భాగంగా అదానీ ఫౌండేషన్‌తో కలిసి ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. పోర్టు పక్క ప్రాంతాల్లో ఉన్న పేద పిల్లలకు విద్యను అందించడం, సమాజాభివృద్ధికి కట్టుబడడం, భవిష్యత్‌లో నైపుణ్యాభివృద్ధిని పెంచడం, మౌలిక సదుపాయాలను కల్పించే లక్ష్యంగా సిఎస్ఆర్ కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు.

'సార్వత్రిక' విద్యార్థులకు సర్టిఫికెట్లు

ప్రజాశక్తి -తగరపువలస : చిప్పాడ, దివీస్ యాజమాన్యం సహకారంతో ఎపి సార్వత్రిక విద్యావిధానంలో పదో తరగతి, ఇంటర్ ఉత్తీర్ణులైన 20మంది విద్యార్థులకు సోమవారం సర్టిఫికెట్లను అందజేశారు. సర్టిఫికెట్లను అందుకున్న వారిలో 12మంది టెన్త్, ఎనిమిది మంది ఇంటర్ విద్యార్థులున్నారు. కాగా చిప్పాడ, దివీస్ యాజమాన్యం గత పదిహేనేళ్లుగా బడిబయట ఉన్న పిల్లల్ని గుర్తించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించిన ఓపెన్ స్కూల్ ద్వారా పదోతరగతి, ఇంటర్ పరీక్షలకు హాజరయ్యేలా ప్రోత్సాహిస్తోంది. ఈ క్రమంలోనే ఈ ఏడాది ఉత్తీర్ణులైన విద్యార్థులకు దివీస్ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో సర్టిఫికెట్లను అందజేసినట్లు దివీస్ సిఎస్ఆర్ అధికారి నాగరాజు తెలిపారు. సిఎస్ఆర్ సిబ్బంది నరసింహారావు, పైడినాయిడు పాల్గొన్నారు

జమ్మిచెరువు అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక జమ్మి చెరువు వద్ద జివిఎంసి నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను జెడ్‌సి బొడ్డేపల్లి రాము సోమవారం పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ బి మహాలక్ష్మి నాయుడు పాల్గొన్నారు

రాఖీల తయారీపై శిక్షణ

ప్రజాశక్తి -గాజువాక : రాఖీ పండుగను పురస్కరించుకుని చట్టివానిపాలెం భాస్కర్ విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థులకు తక్కువఖర్చుతో స్వయంగా రాఖీల తయారీపై స్కూల్ డైరెక్టర్ పాలవలస భాస్కర రావు ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం నిర్వహించారు.వృత్తి విద్యా నిపుణురాలు డివి. ఝాన్సీ లక్ష్మీభాయి పాల్గొని, ఇంట్లో నిత్యం ఉపాయోగించే బియ్యం, గోధుమలు, సెనగపప్పు, సగ్గుబియ్యం, లవంగాలు, యాలకులు, మిరియాలు, ఆవాలు, అట్ట ముక్కలు తదితర వస్తువులతో ఇంటివద్దనే స్వయంగా రాఖీలను తయారీని చేసి చూపించారు. విద్యార్థులు గంట వ్యవధిలో 50రాఖీలను అందంగా తయారు చేసి అబ్బురపరిచారు. విద్యార్థులు, టీచర్ రాణి పాల్గొన్నారు.

సొంతంగా తయారు చేసిన రాఖీలతో విద్యార్థులు

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-నక్కపల్లి :మండలంలోని ఒడ్డిమెట్ట జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ శిరీష తెలిపారు. గాజువాక ఏరియాకు చెందిన చింతా అనిల్‌కుమార్ (32) గాజువాక నుండి కాకినాడ బైక్ పై వెళుతుండగా ఒడ్డిమెట్ట వద్ద బైక్ అదుపు తప్పడంతో అనిల్‌కుమార్ అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

థియేటర్ క్యాంటీన్ వర్కర్లపై దాడి
- ఇద్దరు యువకులపై కేసు నమోదు

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక గణేష్ సినీమా థియేటర్, క్యాంటీన్‌లో పనిచేస్తున్న పాచుపల్లి చరణ్, తుపాకుల శ్రీనుపై, దాడికి పాల్పడిన స్థానిక యువకులు చిల్ల సతీష్, బాకి వెంకటరావులపై భీమిలి పోలీసులు సోమ వారం కేసు నమోదు చేశారు. ఎస్ఐ హరీష్ కథనం ప్రకారం , ఈనెల 27న మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో థియేటర్‌కు వెళ్లిన యువకులు, సినిమా ఎలా ఉందని క్యాంటీన్‌లో పనిచేస్తున్న చరణ్, శ్రీనులను అడగ్గా, బాగుందని చెప్పారు.

తమకు టిక్కెట్లు కావాలని అడిగిన యువకులు, షో విడిచిపెట్టాక రావాలని కేంటీన్ వర్కర్లు సూచించగా, అప్పుడే కావాలంటూ వారితో వాదనకు దిగారు. తిట్టుకుంటూ బయటకు వెళ్లిన ఆ యువకులు కాసేపటి తర్వాత మళ్లీ వచ్చి, గేట్ దూకి, కేంటీన్ వెళ్లి అక్కడున్న వారిపై కర్రలతో దాడి చేశారు. బాక్సాఫీస్ వద్ద అద్దాలను పగలగొట్టారు.అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నారు.

కులం పేరుతో దూషించిన వ్యక్తికి
ఏడాది జైలు, రూ.వెయ్యి జరిమానా

ప్రజాశక్తి- విశాఖ లీగల్ :కులం పేరుతో దూషించిన వ్యక్తికి ఏడాది జైలు, రూ. వెయ్యి జరిమానా విధిస్తూ నగరంలోని 12వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి సోమవారం తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించని పక్షంలో ఒక నెల సాధారణ జైలుశిక్ష అదనంగా అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు ఎస్‌సి, ఎస్‌టి కోర్టు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బివిఆర్ మూర్తి అందించిన వివరాలివి. న్యూపోర్ట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెదగంట్యాడలో నివాసముంటున్న నిందితుడు గొందేశి అప్పారావు ఇంటి ఎదురుగా ఎ.ఈశ్వరరావు అనే వ్యక్తి చెప్పులు కుట్టుకుంటూ జీవిస్తున్నాడు. తన ఇంటి ఎదురుకుండా చెప్పులు దుకాణం తొలగించాలని అప్పారావు పదేపదే చెప్పినా ఈశ్వరరావు తిరస్కరించేవాడని, గంట్యాడ గోవిందరాజు న్యూపోర్ట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ మేరకు తీర్పు చెప్పారు.

వికలాంగుల ఉపకరణాలకు 106 దరఖాస్తులు

ప్రజాశక్తి ఆనందపురం : ఉపకరణాల కోసం 106 మంది వికలాంగులు దరఖాస్తు చేసుకున్నట్లు ఎంపిడిఒ అడపా లవరాజు తెలిపారు. సోమవారం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థ సహకారంతో ఆలింకో సంస్థ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా వికలాంగులకు ఉచిత ఉపకరణాల పంపిణీకి ఎంపిక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా చేతి కర్రలు, చంక కర్రలు, వీల్ ఛైర్లు, వినికిడి యంత్రాలు, మూడు చక్రాల సైకిళ్లు, బ్యాటరీ ట్రైసైకిళ్లు, అంధుల చేతికర్ర, కృత్రిమ అవయవాలు, వివిధ రకాల ఉపకరణాల కోసం 106మంది దరఖాస్తు చేసుకున్నారు. త్వరలోనే స్థానిక ఎమ్మెల్యే ద్వారా వీరందరికీ వికలాంగ ఉపకరణాలను అందజేస్తామని శిబిరం నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమశాఖఅసిస్టెంట్ డైరెక్టర్ కె.మాధవి, స్థానిక వైసిపి నేత మజ్జి వెంకటరావు, కోరాడ అప్పలస్వామి నాయుడు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు

నేత్రదానంపై అవగాహన

ప్రజాశక్తి- సీతమ్మధార : 38వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ పి.విశ్వామిత్ర ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం ఎన్‌జిఒస్ కాలనీ, జివిఎంసి హైసూల్‌లో విద్యార్థులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది, ఐ డొనేషన్ కౌన్సిలర్ ఆధ్వర్యంలో 9,10 తరగతుల విద్యార్థులకు నేత్రదానంపై వివరించి, కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి శ్రీనివాసరావు, కౌన్సిలర్ పూర్ణిమ, సుజాత, హుస్సేన్ పాల్గొన్నారు.

ప్రోగ్రెసివ్ ఫ్రంట్‌ను గెలిపించాలని ప్రచారం

భెల్ గేటు వద్ద ప్రచారం చేస్తున్న నేతలు

ప్రజాశక్తి -గాజువాక: ఈనెల 31న జరగనున్న భెల్ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ప్రోగ్రెసివ్ ఫ్రంట్ ప్యానెల్‌ను గెలిపించాలని కోరుతూ, భెల్ మెయిన్ గేటు వద్ద ఫ్రంట్ భాగస్వామ్య పక్షాల నాయకులు కార్యకర్తలతో సోమవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. ఉద్యోగులను కలిసి, ఉదయించే సూర్యుడు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వి.బాబూరావు, జిటిపి ప్రకాష్, వి ఆనందరావు, ఎన్ జగన్నాధరావు, ఎన్ నవీన్‌కుమార్, ఎం.వీరభద్రరావు, రెడ్డిపల్లి అప్పలరాజు, పాల్గొన్నారు.

ఎంబెడెడ్ సిస్టమ్స్ యూజింగ్‌పై అవగాహన

వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ మురళీకృష్ణ

ప్రజాశక్తి -భీమునిపట్నం: స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ఇసిఇ విద్యార్థినులకు ఎంబెడెడ్ సిస్టమ్స్ యూజింగ్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అంశంపై సోమవారం అవగాహన కల్పించారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహనలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి హెచ్ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఎలక్ట్రానిక్స్‌ను ఇంటర్నెట్ కు అనుసంధానం చేస్తే అద్భుత ఫలితాలు సాధించవచ్చని సూచించారు. చంద్రయాన్ -3 విజయవంతం వెనుక ఎలక్ట్రానిక్ విభాగం ముఖ్య భూమిక పోషించిందని స్పష్టం చేశారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవా లని విద్యార్థినులకు పిలుపునిచ్చారు. వర్క్‌షాప్ కన్వీనర్ డాక్టర్ జి.పద్మావతి, అధ్యాపకులు భుజంగరావు, ఆర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు

పద్మనాభంలో వీధిదీపాల ఏర్పాటు

ప్రజాశక్తి -పద్మనాభం: మండలకేంద్రమైన పద్మనాభంలో సోమవారం వీధిలైట్లు వేశారు. కొంతకాలంగా వీధిదీపాలు వెలగక ప్రజలు పడుతున్న ఇబ్బందులపై స్థానిక యువకులిద్దరు గ్రామ కార్యదర్శులకు రఘుపతికి ఫిర్యాదు చేశారు. స్పందించిన గ్రామకార్యదర్శి సోమవారం 70 వీధిదీపాలను రప్పించి పంచాయతీ కేంద్రంతోపాటు పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లోనూ వేయించారు. దీంతో కొండవాలు ప్రాంతంలో వర్షాలు కురిసినపుడు రాళ్లురప్పలతో అధ్వానమైన రోడ్డులో, విషపురుగులు, క్రిమికీటకాల భయం లేకుండా పొద్దుపోయాక కూడా స్వేచ్ఛగా వెళ్లేందుకు ఆస్కారం ఏర్పడిందని స్థానికులు అంటున్నారు. సమస్య చెప్పిన వెంటనే స్పందించి, వీధిదీపాలు వేయించిన కార్యదర్శి రఘుపతికి ధన్యవాదాలు తెలిపారు.

స్పందనకు 10 అర్జీలు

ప్రజాశక్తి -భీమునిపట్నం: జివిఎంసి ఒకటో జోన్ పరిధిలో సోమ వారం నిర్వహించిన స్పందనలో జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము పాల్గొని, 10 అర్జీలు స్వీకరించారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి 2, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 6, యుసిడి, ప్రజారోగ్యం విభాగాలకు సంబంధించి చెరొక అర్జీ వచ్చాయి.

సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్

ప్రజాశక్తి- సీతమ్మధార: ప్రజాసమస్యలు పరిష్కరించే లక్ష్యంతో ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో వైసిపి సమన్వయకర్త, రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కెకె రాజు సోమవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలుప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను నేరుగా విని, వారి నుంచి అర్జీలను స్వీకరించారు. పలు సమస్యలపై సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోనులో మాట్లాడి పరిష్కరించారు. మిగతా సమస్యలపై సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లలో సౌకర్యాల కల్పన ఇలాగేనా..

సిపిఎం ఆధ్వర్యాన లబ్ధిదారుల ఆందోళన

జ్ఞానాపురం జోనల్ కార్యాలయం వద్ద లబ్ధిదారుల ఆందోళన

ప్రజాశక్తి -సీతమ్మధార: ఎన్ఎఆర్ నగర్‌లోని టిడ్కో ఇళ్లకు కనీస సౌకర్యాల కల్పించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. సోమవారం జివిఎంసి జ్ఞానాపురం జోనల్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఇళ్లు ఇచ్చారన్నమాటేగానీ, అందులో విద్యుత్,తాగునీరు, ఇతరత్రా కనీస సౌకర్యాలను కల్పించలేదన్నారు. నీరు లేకపోవడంతో రెండేసి,మూడేసి అంతస్తులు దిగొచ్చినీరు తెచ్చుకోవడానికి ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు. ఇళ్ల రిజిస్ట్రేషన్ చేస్తేనే విద్యుత్ కనెక్షన్లు ఇస్తామని సంబంధిత శాఖాధికారులు అంటున్నారని, కావాలనే అధికారులు, నేతలు రిజిస్ట్రేషన్లలో తాత్సారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా స్పందించి సమస్యలను పరిష్కరించకుంటే, భవిష్యత్‌లో బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గౌరీష్, అప్పలరాజు, రాజు , కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

107,108 జిఒలను రద్దు చేయాలి

ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర నాయకులు కామేశ్వరరావు

సంతకాలు చేస్తున్న విద్యార్థినులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : మెడికల్ కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటా కింద రూ.12 లక్షలు, ఎన్ఆర్ఐ కోటా కింద రూ.20 లక్షలకు మెడికల్ సీట్లు అమ్ముకోవడానికి ప్రభుత్వం తీసుకువచ్చిన 107, 108 జిఒలను తక్షణం రద్దు చేయాలని ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు టి.కామేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆ రెండు జిఒలను రద్దు చేయాలని కోరుతూ సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ప్రజా ఆరోగ్య వేదిక, ప్రజా ఆరోగ్య పరిరక్షణ కమిటీలు సంయుక్తంగా ప్రజల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మెడికల్ విద్యార్థి కోట్లు డబ్బు ఖర్చు పెట్టి డాక్టర్ అయిన తర్వాత అతని నుంచి ఏ విధమైన సేవ ప్రజలకు అందుతుందో ఆలోచించా లన్నారు. ఒక మోడల్ విద్యాసంస్థగా ఉండవలసిన తరుణంలో ప్రభుత్వమే ఈ మెడికల్ సీట్లు అమ్ముకోవడం అత్యంత బాధాకరమైన విషయమన్నారు ప్రజా ఆరోగ్య పరిరక్షణ కమిటీ రాష్ట్ర నాయకులు కెవిపి చంద్రమౌళి మాట్లాడుతూ ప్రైవేటు కాలేజీలకు ఒక దిక్సూచిగా ప్రభుత్వమే మారడం అత్యంత విచారించదగ్గ పరిణామమ న్నారు. కార్యక్రమంలో పిఎవి జిల్లా నాయకులు ఐకె.శేషు, మెడికల్ రిప్రజెంటేటివ్స్ రాష్ట్ర నాయకులు ఎం.సంజయ్ కుమార్‌పాల్గొన్నారు.

పలు వార్డుల్లో గడపగడపకూ...

13వ వార్డులో గడపగడపలో ఎంపీ ఎంవివి, మేయర్ గొలగాని

సీతమ్మధారలో గడపగడపలో కెకె.రాజు

ప్రజాశక్తి - ఆరిలోవ :విశాఖ తూర్పు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్తగా నియమితులైన ఎంపి ఎంవివి సత్యనారాయణ, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, వార్డు కార్పొరేటర్ కెల్ల సునీతతో కలిసి 13వ వార్డు ఆరిలోవ కాలనీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ముత్యాలమ్మ గుడిలో పూజలు నిర్వహించి, అక్కడే ఉన్న అబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆరిలోవ కాలనీ, జెఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీలో పర్యటించారు. ఇంటింటికి వెళ్ళి ప్రభుతంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డు వైసిపి ఇన్‌చార్జ్ కెల్ల సత్యనారాయణ, శిరీషా, పిల్లి వీర్రాజు, ఎస్సీ విభాగం జోనల్ ఇన్‌చార్జ్ అల్లంపల్లి రాజబాబు పాల్గొన్నారు.

26వ వార్డులో...

సీతమ్మధార : 26వ వార్డు రామకృష్ణనగర్-2 సచివాలయం, అక్కయ్యపాలెం ఎన్‌జిఓస్ కాలనీ ప్రాంతంలో వార్డు అధ్యక్షురాలు పీలా వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కెరాజు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. డైరెక్టర్లు పాండవ శ్రీను, వార్డు నాయకులు పోతు సత్యనారాయణ, అమ్మాజీ, శ్యామల, బాబ్ జాన్, సుశీల, రమాదేవి, రోయ్, అనురాగ్, శ్యామ్, బోగవల్లి గోవింద్, హరి పట్నాయక్, గాలి ప్రసాద్, కె. చిన్న, గురువోజీ, సమ్మెట్ల వెంకటేష్, మువ్వల సంతోష్, శ్రావణ్ పాల్గొన్నారు.

తెలుగు సినిమాలకు జాతీయ పురస్కారాల పంటపై హర్షం

ప్రజాశక్తి -గోపాలపట్నం : జాతీయ, అంతర్జాతీయస్థాయి పురస్కారాలతో ఆంధ్రులు గర్వపడేలా తెలుగు సినిమా వైభవ పతాకాన్ని రెపరెపలాడించిందని కళా సేవాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు అన్నారు. సోమవారం 92వ వార్డు గోపాలపట్నంలో కళా సేవాపీఠం ఆధ్వర్యంలో 69వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో అవార్డులు సాధించినవారికి అభినందన నిర్వహించారు. ఈ సందర్భంగా సోములు మాట్లాడుతూ, 68 ఏళ్ల సినిమా పరిశ్రమలో తెలుగువారికి దక్కని జాతీయ కథానాయకుడు అవార్డు అల్లు అర్జున్‌కు దక్కడం ఆనందంగా ఉందన్నారు. జాతీయ అవార్డులు సాధించిన అల్లు అర్జున్, కీరవాణి, దేవిశ్రీ ప్రసాద్, కాలభైరవ, చంద్రబోస్, ప్రేమ రక్షిత్, శ్రీనివాస్ మోహన్, కింగ్ సోలోమన్లకు కళా సేవాపీఠం తరపున అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రామదాసు, చందు సుబ్బారావు, కొంతం నూక రాజేశ్వరరావు, ఎం.ఎస్.వి శ్రీనివాస్, పాణిగ్రాహి, కే వెంకట్, డి గజేంద్ర, కోన వెంకట్రావు, అండి బోయిన శ్రీనివాస్, గోరంట్ల సింహాచలం, అనపర్తి అప్పారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సోములు

మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ

కుట్టుమిషన్లు పంపిణీలో రోటరీ క్లబ్, విసిసి, ఆసరా ప్రతినిధులు

ప్రజాశక్తి- సీతమ్మధార : ఆసరా ఛారిటబుల్ సొసైటీ ద్వారా టైలరింగ్‌లో శిక్షణ పొందిన 12మంది పేద మహిళలకు సోమవారం సీతమ్మధార జివిఆర్ రెసిడెన్సీలో రోటరీక్లబ్ విశాఖ వాలీ ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టుమిషన్లు అందజేశారు.. ఆసరా ఛారిటబుల్ సొసైటీ, వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ సంయుక్తంగా గుర్తించిన లబ్ధిదారులకు పరమేష్ బయోటెక్ లిమిటెడ్ సంస్థ సౌజన్యంతో వీటిని అందజేసినట్లు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ దుర్గా ప్రసాద్ తెలిపారు మహిళల స్వయంఉపాధికి చేదోడుగా ఉండేలా కుట్టుమిషన్లు అందించిన విశాఖ వ్యాలీ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సి.సునీతకు ధన్యవాదాలు తెలిపారు వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ కె.రమాప్రభ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు రోటరీ అందించిన సహకారం ఎంతో ప్రయోజనకరమన్నారు. అలాగే పిల్లలకూ సహాయపడాలని నిర్వాహకులను కోరారు. లబ్ధిదారులు సుజాత, అరుణ, సాయి గీత, రామలక్ష్మి, మౌనిక, హైమవతి, హరిత, స్వాతి, స్వప్న, సుహాసిని, కాత్యాయిని, సావిత్రి మరియు ఆసరా శ్రీనాద్, విసిసి ఆర్గనైజరు లీలావతి పాల్గొన్నారు.

30న చలో విజయవాడకు తరలిరండి

ప్రజాశక్తి- పెందుర్తి : రాష్ట్రంలోని ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కాపాడుకోవాలంటే ఈ నెల30న చలో విజయవాడ ఆందోళనకు తరలిరావాలని ఎస్‌సి,ఎస్‌టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందోలు వెంకటేశ్వర్లు, మట్ట శ్రీనివాసరావు. యాసపోగు సుధాకరరావు, గొటివాడ ఈశ్వరరావు ఒక ప్రకటనలో కోరారు. 2001లో చేసిన 85వ రాజ్యాంగ సవరణతో ముగిసిన ఇనీషియల్ కేడర్ సీనియారిటీని మళ్లీ తెరపైకి తెచ్చి ఎస్‌సి, ఎస్‌టిలకు ఇచ్చిన ప్రమోషన్లను రివర్స్ చేయడమే కాకుండా, కొత్త ప్రమోషన్లు ఇవ్వకుండా అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్నారు. దీన్ని అడ్డుకోవాలంటే, ఈ నెల 30న ఉదయం 10 గంటలకు విజయవాడ ధర్నా చౌక్ అలంకార్ టాకీస్ వద్ద నిర్వహించే మహాధర్నాకు అన్ని విభాగాల ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగులు, గెజిటెడ్ ఆఫీసర్లు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు.

వైభవంగా ఆలయ ప్రతిష్ట

ప్రజాశక్తి -మధురవాడ :కొమ్మాది కూడలి సమీపంలో వికలాంగుల కాలనీలో సోమవారం కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ఠ అంగరంగ వైభవంగా జరిగింది. ఈసందర్భంగా గణపతి, పార్వతీదేవి, నాగబంధం, సుబ్రహ్మణ్య స్వామి, నందీశ్వరుడు, అయ్యప్పస్వామి, షిరిడిసాయి, నవగ్రహ విగ్రహాలు, ధ్వజస్తంభం ప్రతిష్ఠ నిర్వహించారు. టిడిపి రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు ఆధ్వర్యంలో అన్నసంతర్పణ నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, 7వ వార్డ్ కార్పొరేటర్ పిల్లా మంగమ్మ, సీనియర్ నాయకులు పిల్లా వెంకటరావు, టిడిపి పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వాండ్రాసి అప్పలరాజు, మహిళ నాయకురాలు బోయి రమాదేవి, పార్లమెంటరీ ఉపాధ్యక్షులు బోయిశ్రీనివాస్, భీమిలి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

అగనంపూడి టోల్‌గేట్ ఎత్తేయడంలో విఫలం

ప్రజాశక్తి -గాజువాక : అగనంపూడి టోల్‌గేట్ ఎత్తివేయడంలో విశాఖ ఎంపి ఎంవివి సత్యనారాయణ, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఇద్దరూ పూర్తిగా వైఫల్యం చెందారని తెలుగుదేశం పార్టీ గాజువాక సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు ఆరోపించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో టిడిపి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, పల్లా శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సొంత నిధులు ఖర్చుపెట్టి టోల్‌గేట్ ఎత్తేశారని, వైసిపి అధికారంలోకి వచ్చాక మళ్లీ ప్రారంభించారన్నారు. టోల్‌గేట్ ఎత్తివేతకు ఎంపీ, ఎమ్మెల్యేలుఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. 85వ వార్డు అధ్యక్షులు దశేంద్ర, టిడిపి నేతలు పాల్గొన్నారు.

విద్యుత్ అమర వీరులకు ఘన నివాళి

మాట్లాడుతున్న సిపిఎం నేత లోకనాథం

మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు ప్రభావతి

నివాళులర్పిస్తున్న జగ్గునాయుడు తదితరులు

ప్రజాశక్తి- అనకాపల్లి

విద్యుత్ పోరాట అమరవీరుల త్యాగాలను వృథా కానివ్వమని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం అన్నారు. విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ సోమవారం స్థానిక నెహ్రూచౌక్ జంక్షన్ వైజాగ్ బస్‌స్టాప్ వద్ద నిర్వహించారు. ముందుగా అమరవీరుల చిత్ర పటాలకు లోకనాథం, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు ఎ.బాలకృష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ అధ్యక్షతన జరిగిన సభలో లోకనాథం మాట్లాడుతూ పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ 2000 ఆగస్టు 28వ తేదీన వామపక్షాలు చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమం సందర్భంగా బషీర్‌బాగ్‌లో చంద్రబాబు ప్రభుత్వం అతికిరాతకంగా కాల్పులు జరిపి రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి ముగ్గురి ప్రాణాలను బలిగొన్నదని తెలిపారు. ఆ పోరాట ఫలితంగానే తరువాత వచ్చిన ప్రభుత్వాలు విద్యుత్ ఛార్జీలు పెంచడానికి సాహసించలేదన్నారు. కాని నేటి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందని, ఇప్పుడు నెలవారీ పెంపుదలకు రంగం సిద్ధం చేస్తుందని విమర్శించారు. విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను నిర్వహించడమే విద్యుత్ అమర వీరులకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్.శంకరరావు, అల్లు రాజు, నాయకులు బి.ఉమామహేశ్వరరావు, కె.ఈశ్వరరావు, కె.సుభాషిణి, బి.నూక అప్పారావు, పి.చలపతి, ఎపి బహుజన దళిత యూనియన్ జిల్లా కన్వీనర్ కొల్లి సత్యారావు పాల్గొన్నారు.

మునగపాక రూరల్: స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం ఆవరణలో బషీర్‌బాగ్ విద్యుత్ అమర వీరుల చిత్ర పటాలకు సిపిఎం నాయకులు పూలమాల వేసి నివాళ్ళర్పించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి శ్రీనివాసరావు, నాయకులు ఆళ్ల మహేశ్వరరావు, ఎస్.బ్రమ్మాజీ, పెంటకోట సత్యనారాయణ, లోవేశ్వరావు పాల్గొన్నారు.

కె.కోటపాడు : స్థానిక సిఐటియు కార్యాలయంలోనూ, ఎ.కోడూరు గ్రామంలోనూ సిపిఎం నాయకులు విద్యుత్ అమరవీరులకు నివాళులర్పించారు. సిపిఎం జిల్లా నాయకులు గండి నాయన బాబు, మండల నాయకులు ఎర్ర దేవుడు, వనం సూర్యనారాయణ, పాల్గొన్నారు.

అచ్యుతాపురం : విద్యుత్ అమరవీరుల చిత్ర పటాలకు అచ్యుతాపురంలో కె.సోమునాయుడు, తిమ్మరాజుపేటలో ఎస్.రాము నాయుడు పూలమాలలు వేసి నివాళుర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కర్రి అప్పారావు, బుద్ధ రంగారావు, బి.రాంకుమార్, మండల కన్వీనర్ ఆర్.రాము పాల్గొన్నారు.

వడ్డాది : బుచ్చయ్యపేట మండలం బంగారు మెట్ట గ్రామంలో సోమవారం రాత్రి విద్యుత్ అమరవీరుల చిత్రపటాలకు సిపిఎం, సిఐటియు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ్‌చంద్రశేఖర్, సిపిఎం మండల కన్వీనర్ పినపాత్రుని సాంబశివరావు, నాయకులు బత్తుల శ్రీనివాసరావు నానాజీ పాల్గొన్నారు.

పరవాడ : స్థానిక సినిమా హాల్ జంక్షన్ వద్ద విద్యుత్ అమరవీరుల చిత్రపటానికి సిపిఎం నాయకులు కె.నాయుడు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, బి.శీను, రమణ, కార్మికులు పాల్గొన్నారు.

సబ్బవరం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరెంటు బిల్లుల సర్దుబాటు చార్జీల భారం వెంటనే తగ్గించాలని రాష్ట్ర ఐద్వా అధ్యక్షురాలు బి. ప్రభావతి డిమాండ్ చేశారు. స్థానిక దుర్గమాంబ ముఠా కలాసీల సంఘం కార్యాలయం ఆవరణలో విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఉప్పాడ సత్యవతి, నాయకులు కె.కోటేశ్వరరావు, మొల్లేటి గౌరీశ్వరరావు, ముఠా సంఘం నాయకుడు బర్ల రమణ, కార్మికులు పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో..

కశింకోట : విద్యుత్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా కశింకోటలో సిఐటియు, ఐద్వా ఆధ్వర్యంలో పెరిగిన విద్యుత్ బిల్లులు తగులబెట్టి నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా నాయకులు దాకరపు శ్రీనివాసరావు, ఐద్వా జిల్లా నాయకులు డిడి వరలక్ష్మి, వినియోగందారులు పాల్గొన్నారు.

నక్కపల్లి : విద్యుత్ అమరుల త్యాగాలు వృధా కాన్నివ్వబోమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు తెలిపారు. స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద బషీర్‌బాగ్ విద్యుత్ అమర వీరుల సంస్మరణ సభ నిర్వహించారు. అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. సిపిఎం నాయకులు ఎం.రాజేష్, మహేష్ బాబు ,అప్పలరాజు, జీ.రమణ, నూకరాజు, పి.వెంకన్న, కె.సత్యనారాయణ, పి.రాబర్ట్ పాల్గొన్నారు.

మాడుగుల : మండలంలోని రామచంద్రా పురంలో అమర వీరుల సంస్మరణ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు నరసింహ మూర్తి, కె.భవాని పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్ : స్థానిక సిపిఎం కార్యాలయంలో విద్యుత్ అమరవీరులకు పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, ఐద్వా జిల్లా ట్రెజరర్ సూర్య ప్రభ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.గౌరీ పాల్గొన్నారు.

అరిలోవ : ఆరిలోవ బిఎన్ఆర్ నగర్‌లో విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడారు. సిపిఎం ఆరిలోవ జోన్ కార్యదర్శి వి. నరేంద్ర కుమార్, నాయకులు నాగరాజు, రమణ సూర్యనారాయణ , రాము, నగేష్, సంగీతరావు, సన్యాసమ్మ పాల్గొన్నారు.

మాధవధార : విద్యుత్ అమరవీరుల సంస్మరణ దినం ఊర్వశి జంక్షన్‌లో జరిగింది. అమరవీరుల చిత్రపటానికి సిపిఎం జోన్ కార్యదర్శి బొట్టా ఈశ్వరమ్మ పూలమాలవేసి నివాలర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. పద్మ ఒమ్మి అప్పారావు, ఎం ఈశ్వరరావు, ఎస్.శ్రావణ్, సిహెచ్ సుమిత్ర, ఎ.పుష్ప, పి. వెంకట్రావు, ఎస్. సోమేశ్వరరావు, నరసింగరావు, డి.ప్రకాష్ బి.సింహాచలం, పి.భానుమూర్తి పాల్గొన్నారు.

గాజువాక: బషీర్‌బాగ్ విద్యుత్ పోరాటంలో అమరులకు సిపిఎం గాజువాక జోన్ కమిటీ నివాళులర్పించింది. సిపిఎం జోన్ కార్యదర్శి ఎం .రాంబాబు మాట్లాడారు. కార్యక్రమంలో జోన్ కమిటీ నాయకులు జి లక్ష్మి, ఎం శ్రీదేవి, అన్నపూర్ణ పావని, వనజ, సత్యనారాయణ పాల్గొన్నారు

పెందుర్తి : స్థానిక సిఐటియు కార్యాలయంలో బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరుల చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జగన్ పూలమాలవేసి నివాలర్పించారు సిపిఎం జోన్ కార్యదర్శి బి రమణి, నాయకులు సూర్య ప్రకాష్, మౌలాలి, ఇంగ్లీష్ రమణ, శంకరరావు, అప్పలనాయుడు, రజిని పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : జివిఎంసి 18వ వార్డు మున్సిపల్ కార్యాలయం వద్ద, అంజయ్యనగర్‌లో జరిగిన కార్యక్రమంలో సిపిఎం మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు మాట్లాడారు. తొలుత విద్యుత్ అమరవీరుల చిత్రపటానికి సిఐటియు నాయకులు జెఆర్.నాయుడు, ఎన్‌వి.రమణలు పూలమాల వేసి నివాళ్లర్పించారు. నాయకులు కోదండ, చంటి, సంతోష్, గీత, సరోజిని, మున్సిపల్ నాయకులు శ్రీదేవి, కొండమ్మ, రఘు పాల్గొన్నారు.

గోపాలపట్నం : స్థానిక సిఐటియు కార్యాలయంలో సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం గోపాలపట్నం జోన్ కార్యదర్శి బలివాడ వెంకటరావు, సిపిఎం, సిఐటియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ములగాడ : విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో కరెంట్ ఛార్జీల భారంపై ఉవ్వెత్తున ఉద్యమిద్దామని సిపిఎం జిల్లా కార్యదర్శి మరడాన జగ్గునాయుడు పిలుపునిచ్చారు. సోమవారం సిపిఎం మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యాన 63వవార్డు క్రాంతినగర్‌లో బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. విద్యుత్ అమరవీరుల చిత్రపటాలకు క్రాంతినగర్ గ్రామకమిటీ అధ్యక్షుడు పరదేశినాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగ్గునాయుడు మాట్లాడుతూ, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అడుగులకు మడుగులొత్తుతూ సంస్కరణ పేరుతో సిఎం జగన్ విద్యుత్ ఛార్జీలను పెంచేస్తున్నారని తెలిపారు. మల్కాపురం జోన్ పరిధిలో జోన్ కార్యదర్శి పి.పైడిరాజు, నాయకులు కె. పెంటారావు, ఆర్.లక్ష్మణమూర్తి, పిసిని రామారావు ఆధ్వర్యాన 58వవార్డు గుల్లలపాలెం, 59వవార్డు నెహ్రూనగర్ , 61వ వార్డు మల్కాపురం, 62వ వార్డు త్రినాధపురం, దుర్గానగర్, ఎఎస్ఆర్ కాలనీ, 63వ వార్డు చింతల్లోవల్లో సంస్మరణ సభలు జరిగాయి. కార్యక్రమంలో కె.నూకరాజు, బి.మమత, నిర్మల, పివి భాస్కరరావు, నరేష్, వాసు, వై.గంగాధర్, రాజేష్, యు.రాజారావు, ఆర్ విమల, వి.బాబురావు, ఎన్ మ, ఎల్.కృష్ణ,అర్జునరావు, గణేష్, ఎ.రమణ, సత్తిబాబు, నీలయ్య, రాజు పాల్గొన్నారు.

నక్కపల్లిలో..

ఆరిలోవలో...

మాధవధారలో...

31న రేబాక పాలిటెక్నిక్ కాలేజీలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-చోడవరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అనకాపల్లి మండలం రేబాక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 31న డాక్టర్ రెడ్డీస్ కంపెనీతో మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి టి.చాముండేశ్వరరావు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఇంటర్వ్యూలకు డిప్లొమా (మెకానికల్/ ఎలక్ట్రికల్/ కెమికల్/ ఇనిస్ట్రుమెంటేషన్) చదువుకొని, 18 నుండి 21 సంవత్సరాల లోపు యువతీ, యువకులు హాజరు కావచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 7036363272 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

శ్రీనివాసరావును సత్కరిస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్ తదితరులు

ఘనంగా పైలా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - పరవాడ : వైసిపి రాష్ట్ర సిఇసి సభ్యులు పైలా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వైసిపి విశాఖ, అనకాపల్లి, విజయనగరం జిల్లాల రీజినల్ కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, విజయనగరం జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, పెందుర్తి, పరవాడ జెడ్‌పిటిసిలు ఇప్పిలి కనకరాజు, పిఎస్.రాజు, పరవాడ ఎంపిపి పైలా వెంకట పద్మలక్ష్మి, ఎమ్ఎస్ఎమ్ఇ డైరెక్టర్ నదియా, పరవాడ సర్పంచ్ ఎస్.అప్పలనాయుడు, చుక్క రాములనాయుడు తదితరులు కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి, గజమాలలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

శ్మశానవాటికలో నిర్మించిన రోడ్డును తొలగించాలి

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని పైడివాడ అగ్రహారం గ్రామంలోని ల్యాండ్ పూలింగ్ రీ కన్స్టిట్యూట్ ప్లాట్ కొరకు శ్మశానవాటికలో నుండి నిర్మించిన 40 అడుగుల రోడ్డును వెంటనే తొలగించాలని గ్రామస్తులు డిప్యూటీ తహసీల్దార్ వెంకటేష్‌కు సోమవారం స్పందనలో వినతిపత్రం అందజేశారు. పైడివాడ అగ్రహారంలో సర్వే నెంబర్ 128/1ఎలో సుమారు 70 సెంట్లు విస్తీర్ణంలో శ్మశాన వాటిక ఉందని, రీ కన్స్టిట్యూట్ ప్లాట్ 45ను ఆనుకొని తూర్పు దిక్కులో 40 అడుగుల నిర్మాణం చేపట్టడంతో శ్మశాన వాటిక స్థలం ఆక్రమణకు గురై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే 40 అడుగుల రోడ్డు నిర్మాణం తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఎస్.అప్పలరాజు, మాజీ ఎంపిటిసి అక్కిరెడ్డి రామలక్ష్మిదుర్గి నాయుడు, టిడిపి నేతలు గొంతిన పైడిరాజు, కోన సత్యనారాయణ, అక్కిరెడ్డి అచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తికి జనసేన ఆర్థిక సాయం

ప్రజాశక్తి-వడ్డాది : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటనలో గాయపడిన వ్యక్తికి జనసేన పార్టీ మండల అధ్యక్షుడు డిఎస్.నాయుడు ఆధ్వర్యాన సోమవారం ఆర్థిక సాయం అందించారు. అనకాపల్లి నియోజకవర్గం విస్సన్నపేటలో కొద్ది రోజుల క్రితం జరిగిన పవన్ కళ్యాణ్ పర్యటనలో చోటుచేసుకున్న తోపులాటలో కాన్వాయ్ కింద బుచ్చయ్యపేట మండలం బంగారుమెట్ట గ్రామానికి చెందిన పంపిన భాను పడిపోవడంతో కాలు విరిగిపోయింది. చికిత్స పొంది ఇంటికి వచ్చిన భానుని బుచ్చయ్యపేట మండల జనసేన నాయకులు సోమవారం పరామర్శించారు. భాను వైద్య నిమిత్తం రూ.12వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా డిఎస్ నాయుడు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు కష్టాల ఉన్నప్పుడు జనసేన పార్టీ వదిలిపెట్టదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఎడ్ల రామ్మూర్తి, సయ్యపు రెడ్డి జనార్దన్, దొండ సాయి, గుండి గణేష్, ఎం.బాబూరావు, ఎం.రాజా, తుంపాల రమేష్, నాలం రమేష్, హరిశంకరల వాసు, కె.అచ్చిబాబు, ఎస్.శ్రీను, కె.శివ, ఐ.అప్పలనాయుడు, కె.శివాజీ, కె.అప్పలనాయుడు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న జనసేన నాయకులు

ఇసుక దోపిడీపై టిడిపి సత్యాగ్రహం

ప్రజాశక్తి-దేవరాపల్లి

వైసిపి ఇసుక దోపిడీకి వ్యతిరేకంగా టిడిపి అధిష్టానం పిలుపు మేరకు మండలంలోని కలిగొట్ల శారదా నది వంతెన సమీపంలోని ఇసుక రీచ్ వద్ద సోమవారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇసుక సత్యాగ్రహం కార్యక్రమం చేపట్టారు. వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. టిడిపి మాడుగుల నియోజకవర్గం ఇన్‌ఛార్జి పివిజి.కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఇసుకను తన ఆధీనంలో పెట్టుకొని అడ్డగోలుగా దోచుకుంటున్నారని ఆరోపించారు. వైసిపి ఇసుక దోపిడీని అధికారి యంత్రాంగం ఆపలేకపోతే, టిడిపి కార్యకర్తలు అక్రమ ఇసుక రవాణాను అడ్డుకుంటారని హెచ్చరించారు. టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు మాట్లాడుతూ ఇసుకను అక్రమంగా తరలిస్తున్నా పట్టించుకోని స్థానిక తహసీల్దార్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్యేలు గవిరెడ్డి రామానాయుడు, కోళ్ల లలిత కుమారి, గిడ్డి ఈశ్వరి, పల్లా శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కోరాడ రాజబాబు, బత్తుల తాతయ్య బాబు, లొడగల కృష్ణ, పైలా ప్రసాదరావు, కృష్ణ యాదవ్, సత్యవతి, పోతల పాత్రు నాయుడు, చరకాన సూర్యనారాయణ, దొగ్గ దేముడు నాయుడు, బండారు రామారావు, చల్లా నానాజీ, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

కలిగొట్ల ఇసుక రీచ్ వద్ద సత్యాగ్రహ దీక్ష చేస్తున్న టిడిపి నేతలు, కార్యకర్తలు

విద్యా దీవెనతో 37,609 మందికి లబ్ధి

కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

జిల్లాలో విద్యా దీవెన కింద 37,609 మంది లబ్ధి పొందినట్లు కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జగనన్న విద్యా దీవెన నిధులు చిత్తూరు జిల్లా నగరిలో సోమవారం విడుదల చేశారు. వర్చువల్ విధానంలో జరిగిన కార్యక్రమంలో అనకాపల్లి గుండాల వద్దనున్న సచివాలయం-1 నుండి కలెక్టర్ రవి పట్టన్ శెట్టి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న విద్యా దీవెన కింద వెనుక బడిన తరగతులకు చెందిన 33,974 మందికి రూ.22. 35 కోట్లు, సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన 2,885 మందికి రూ.2.04 కోట్లు, గిరిజన సంక్షేమ శాఖకు చెందిన 519 మందికి రూ.28.38 లక్షలు, ఈ.బి.సిలు 1,307 మందికి రూ.99.60 లక్షలు, కాపు సంక్షేమం కింద 2,823 మందికి రూ.1.79 కోట్లు, ముస్లిం మైనారిటీలు 187 మందికి రూ.13.63 లక్షలు, క్రిస్టియన్ మైనారిటీలు 44 మందికి రూ.3.35 లక్షలు వెరసి 37,609 మందికి రూ.24.85 కోట్లు జమ అవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెడ్పి వైస్ చైర్మన్ బి. వరాహ సత్యవతి, సాంఘిక సంక్షేమ, సాధికారిత అధికారి అజయ్ బాబు, జిల్లా బిసి సంక్షేమ, సాధికారిత అధికారి రాజేశ్వరి, జిల్లా గిరిజన సంక్షేమ సాధికారిత అధికారి నాగ శిరీష , విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి తదితరులు

ప్రచార కరపత్రాలు చూపుతున్న రోగులు

నేత్రదానం చేయండి

ప్రజాశక్తి - యలమంచిలి : నేత్రదానం చేయడం ద్వారా అంధులకు చూపు ప్రసాదించిన వారవుతారని స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ జనార్దన్ అన్నారు. జాతీయ 38వ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా సోమవారం ఆసుపత్రి ఆప్తమాలజీ విభాగంలో పరిశీలనకొచ్చిన రోగులకు తగిన సూచనలిచ్చి నేత్రదానాన్ని ప్రోత్సహించారు. అంధత్వానికి చాలా కారణాలున్నాయని, నేత్రదానం చేయడం ద్వారా మరొకరికి చూపు వెంటనే రప్పించవచ్చునని తెలిపారు. మానవతా దృక్పథంతో ఈ కార్యక్రమం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సుభాష్, డాక్టర్ నిహారిక, డాక్టర్ సౌజన్య, డాక్టర్ భారతి, డాక్టర్ ప్రత్యూష, టెక్నీషియన్ లీల, జయ పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ స్మారక నాణెం ఆవిష్కరణ

తెలుగు ప్రజలకు దక్కిన గౌరవం

కె.కోటపాడు : కీర్తిశేషులు నందమూరి తారక రామారావు శత జయంతిని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ స్మారక నాణెం ఆవిష్కరించడం తెలుగు ప్రజలకు దక్కిన గొప్ప గౌరవమని టిడిపి మాడుగుల నియోజకవర్గ నాయకులు పైలా ప్రసాదరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్టీఆర్ కథానాయకుడు, ప్రజాసేవకుడు, తెలుగుజాతిని ఒక్కతాటిపై నడిపించిన మహానాయకుడు అని కొనియాడారు. శకపురుషుడు శతజయంతిని చరిత్రలో నిలిచిపోయేలా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎన్టీఆర్ స్మారక నాణెం విడుదల చేయడం చారిత్రిక విశేషంగా అభివర్ణించారు.

ఉచిత కంటి వైద్య శిబిరాలు

ప్రజాశక్తి-దేవరాపల్లి : దేవరాపల్లి రామాలయం వద్ద శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ క్యాంపు కో-ఆర్డినేటర్ సిహెచ్ అశ్విన్ కుమార్ మాట్లాడుతూ 59 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 35 మందిని ఉచిత కంటి ఆపరేషన్‌కు తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎమ్‌ఓ డాక్టర్ కోసూరు భవాని, ఆప్తమాలిక్ ఆఫీసర్ అలెఖ్య, పుష్పలత, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : మండలంలోని దిబిడి బ్లెస్సింగ్ చర్చ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. 13 మంది రోగులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ రాజేష్ మాట్లాడుతూ రోగులకు అవసరమైన సేవలను తమ చర్చి ద్వారా అందజేస్తున్నట్లు తెలిపారు.



ఆపరేషన్ చేయించుకున్న రోగులు

ప్రజాశక్తి సీనియర్ ఏజెంట్

తేలయ్యబాబుకు మాతృవియోగం

- సిపిఎం నేతల సంతాపం

ప్రజాశక్తి- అనకాపల్లి

సిపిఎం అనకాపల్లి మండల సీనియర్ నాయకులు, ప్రజాశక్తి సీనియర్ ఏజెంట్ కాళ్ల తాలయ్యబాబు తల్లి కాళ్ల సుబ్బయ్యమ్మ (88) సోమవారం ఉదయం 6 గంటలకు వెంకుపాలెం గ్రామంలో మృతి చెందారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కే లోకనాథం, మండల కార్యదర్శి గంటా శ్రీరామ్, సీనియర్ నాయకులు ఎ.బాలకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ఆర్.శంకర్రావు, ఏ.రాజు, ఉమామహేశ్వరరావు, చలపతి సుబ్బయ్యమ్మ మృతదేహాన్ని సందర్శించి సంతాపం తెలియజేశారు. సుబ్బయ్యమ్మకు ముగ్గురు కొడుకులు, ఒక కుమార్తె ఉన్నారు. ఎంతో కష్టపడి పిల్లల్ని ప్రయోజకులుగా తీర్చిదిద్దారు. వారి కుటుంబానికి సిపిఎం నాయకులు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

సుబ్బయ్యమ్మ (ఫైల్ ఫోటో)

భూమి పూజ చేస్తున్న గ్రామ పెద్దలు

మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : మండలంలోని వాడ్రాపల్లిలో గ్రామదేవత పారిపల్లి అమ్మవారి గుడి ఆవరణలో మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి సోమవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ మళ్ల కసుమ నాయుడు మాట్లాడుతూ అనకాపల్లి పట్టణానికి చెందిన కర్రి మహాలక్ష్మి నాయుడు నిర్మాణానికి కొంతమేర ఆర్థిక సహాయం అందజేశారని తెలిపారు. మరికొంత మంది దాతలు ముందుకొచ్చి నిర్మాణానికి తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కాంగ్రెస్ నూకరాజు, గ్రామ పెద్దలు మళ్ల వరాహనరసింగరావు, పెతకంశెట్టి రామ జోగినాయుడు, మళ్ల శేషుబాబు, కాండ్రేగుల లక్ష్మణరావు, పెతకంశెట్టి భాస్కరరావు, మళ్ళ అప్పలనాయుడు, మొల్లేటి రవి, మళ్ల బుజ్జి, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాల నిర్వహణపై శిక్షణ

ప్రజాశక్తి-కశింకోట

కశింకోట మహిళ సమాఖ్య కార్యాలయం వద్ద డ్వాక్రా సంఘాల నిర్వహణపై విఓఏలకు సోమవారం శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా లీగల్ కన్సల్టెన్ కోఆర్డినేటర్ జె శ్రీనివాసరావు మహిళల అక్షరాస్యత, పొదుపు, అప్పులు నిర్వహణ, బీమా, పెన్షన్ పాలసీ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు కె అరుణ, కార్యదర్శి లక్ష్మి, ఏపిఎమ్ శ్రీనివాసరావు, సిసి, విఓఏలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి- కశింకోట : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ అన్నారు. మండలంలోని అడ్డాం గ్రామంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కాలువల నిర్మాణానికి రూ.7 లక్షలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. సుమారు రూ.20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, జెడ్‌పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు, ఎంపిపి కలగా లక్ష్మి, నరిశింగబిల్లి పిఏసిఎస్ చైర్మన్ గండి నాయుడుబాబు, సర్పంచ్ చేకూరి మహేష్ రాజు, ఎమ్‌పిటిసి అల్లం శంకర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సిసి రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్

విలేజ్ మార్ట్‌లు పెద్ద బూటకం

మాజీ ఎమ్మెల్యే అనిత

ప్రజాశక్తి-నక్కపల్లి:ప్రభుత్వం విలేజ్ మార్ట్ లు పెట్టేందుకు ప్రయత్నాలు సాగిస్తుందని, కానీ, ఇది పెద్ద బూటకం అని డ్వాక్రా మహిళలు మోస పోవద్దని టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత తెలిపారు. మండలంలోని ఉపమాకలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్.రాయవరం మండలం అడ్డరోడ్డులో విలేజ్ మార్టులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని, ఇది స్కామ్ అన్నారు. గతంలో సబ్బవరం, మాడుగులలో ఏర్పాటు చేయగా అక్కడ విఫలమయ్యాయన్నారు.డ్వాక్రా సంఘాల ప్రతి మహిళల నుంచి వసూలు చేసిన నగదుతో విలేజ్ మార్ట్‌లను ఏర్పాటు చేసి అక్కడే సామాన్య కొనుగోలు చేయాలని, వ్యాపారం చేయాలని షరతులు పెడుతూ ఇబ్బందులు పెడు తున్నారన్నారు.విలేజ్ మార్టులు అమలు చేసేందుకు టార్గెట్లు పెడుతున్నారని, సక్రమంగా చేయకపోతే వివో ఏ లను తొలగిస్తామని తెలిపారు.డ్వాక్రా సంఘాల అధ్యక్ష పదవి నుండి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణం 7 లక్షలు వరకు ఇస్తామని చెప్పి మోసం చేశారని ,3 లక్షల మాత్రమే రుణం ఇచ్చారని ,3 లక్షల రుణానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం వడ్డీ రాయితీ ఇస్తుందని, ఇది కూడా జగన్ ప్రభుత్వం ఖాతాలో వేసుకుని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా పరిషత్ కోఆప్షన్ మాజీ సభ్యులు కొప్పిశెట్టి కొండబాబు, పార్టీ నాయకులు కురందాసు నూకరాజు, సత్యనారాయణ, వైబోయిన రమణ, అబద్ధం, శాంతి, కొప్పిశెట్టి బుజ్జి, జగదీశ్వరరావు, యాళ్ల వరహాలు బాబు, వెంకటేశ్వరరావు, కక్కిరాల సురేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

31న మరిడిమాంబ పండగ

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని సి.హెచ్. నాగాపురంలో మరిడిమాంబ పండగను ఈ నెల 31న నిర్వహించనున్నారు. సర్పంచ్ యలమంచిలి రఘురామచంద్రరావు ఆధ్వర్యంలో ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అదే రోజు సాయంత్రం ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు.

30, 31 తేదీల్లో పెన్ డౌన్

ప్రజాశక్తి - నక్కపల్లి:ఏపీ దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం పిలుపు మేరకు ఈనెల 30, 31 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న పెన్ డౌన్ కార్యక్రమానికి క్రయ విక్రయదారులు సహకరించాలని నక్కపల్లి దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం ప్రతినిధి డి.మురళీకృష్ణ కోరారు.ప్రజలకు నష్టం కలిగే విధంగా ఒరిజినల్ దస్తావేజులు లేకుండా కేవలం డిజిటల్ దస్తావేజు నూతనంగా ప్రభుత్వం అమలు చేయడం సరికాదన్నారు.

రైతులకు అవగాహన

ప్రజాశక్తి-మాడుగుల: వైఎస్ఆర్ యంత్ర సేవా కేంద్రాలు వినియోగించు కోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం.వాసుదేవరావు కోరారు. సోమవారం అవురువాడలో రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. షిరిడీ సాయి బాబా సిహెచ్‌సి సభ్యులకు ఒక ట్రాక్టర్, రోటో వేటర్, మాడు పవర్ టిల్లర్‌లను రాయితీ పై పంపిణీ చేశారు.22 పంచాయతీలలో యంత్ర సేవా కేంద్రాలు ఏర్పాటు చేసి,కోటి 62 లక్షల రూపాయల విలువైన వ్యవసాయ యంత్రాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

వాలంటీర్ అభ్యర్థులకు ఇంటర్వ్యూ

ప్రజాశక్తి -కోటవురట్ల:మండలంలో ఖాళీగా ఉన్న మూడు వాలంటీర్ పోస్టుల భర్తీకి సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. పాములవాక 2, గొట్టువాడ 1 వాలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పరిపాలన అధికారి చంద్రశేఖర్,

ఇంటర్వ్యూ చేస్తున్న అధికారులు

స్టీలు కంచాల వితరణ

ప్రజాశక్తి-చీడికాడ:తాము చదువుకున్న పాఠశాలకు, విద్యార్థులకు తమ వంతు సహాయం అందించాలని సదుద్దేశంతో ఆ పాఠశాలకు కంప్యూటర్ టేబుల్, 200 స్టీలు కంచాలు ఉచితంగా పూర్వ విద్యార్థులు అందజేశారు. మండలంలోని తిరువూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో 2002-03లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు వీటిని ప్రధానోపాధ్యాయుడు కె రామకృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవిష్యత్తులో విద్యార్థులకు ఏ సహాయం కావాలని కోరినా ముందుంటామన్నారు.

రాయితీపై గడ్డి కోత యంత్రాలు

ప్రజాశక్తి - చీడికాడ:రైతులకు ప్రభుత్వం గడ్డి కత యంత్రాలను సబ్సిడీపై అందిస్తుందని స్థానిక పశు వైద్యాధికారి గాయత్రిదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ, ఈ యంత్రం ఖరీదు రూ.33,790 ఉండగా 40 శాతం సబ్సిడీపై అందిస్తుందని ఆమె తెలిపారు. మండలంలో 20 గడ్డి కోత యంత్రాలు మంజూర య్యాయన్నారు. మండలంలో అప్పలరాజు పురం గ్రామంలో గడ్డికోత యంత్రాన్ని ఎంపీపీ కురచా జయమ్మ నారాయణమూర్తి, గ్రామ సర్పంచ్ చుక్కా అప్పలనాయుడు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, గ్రామ పశు వైద్య సహాయకులు మార్లా శ్రీనివాసరావు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

1న చలో విజయవాడ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న యు టి ఎఫ్ నేతలు

ప్రజాశక్తి-మాడుగుల:ఉపాధ్యాయ సమస్యల కోసం సెప్టెంబర్ 1న నిర్వహిస్తున్న చలో విజయవాడ కార్యక్రమం విజయవంతం చేయాలని యుటిఎఫ్ అధ్వర్యంలో సోమవారం ఘాట్ రోడ్ జంక్షన్‌లో పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో యుటీ ఎఫ్ నేతలు చంద్రరావు, ప్రసాద్, శివ కుమార్, ఆనంద్ పాల్గొన్నారు.

రావికమతం:పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఎపిసిపిఎస్ఇఎ అనకాపల్లి జిల్లా కార్యదర్శి గేదెల సింహాద్రప్పడు కోరారు. మండల కేంద్రంలోని కళ్యాణ మండపం ఆవరణలో చలో విజయవాడ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సెప్టెంబరు 1 వ తేదీన తలపెట్టిన ర్యాలీకి వేలాదిగా ఉద్యోగులు తరలి రావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మల్లునాయుడు, రాంబాబు, శ్రీను, నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ.15 వేల నగదు వితరణ

ప్రజాశక్తి -కొత్తకోట:జీవితంలో ప్రతి మనిషి సగటు మనిషి కష్టాలలో పాలు పంచుకోవాలని, మానవత్వం చాటాలని స్నేహాంజలి ఫర్ పూర్ ఆర్గనైజేషన్ సభ్యులు పిలుపునిచ్చారు. రావికమతం మండలం గర్నికం గ్రామానికి చెందిన మెలిపాక తారకేసు కుమారుడు హేమ హన్సిత్ (3) మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడు. శస్త్ర శికిత్సకు సుమారు రూ.5 లక్షల వరకు ఖర్చు అవుతోందని వైద్యులు తెలపడంతో తారకేసు పలువురు దాతలను ఆశ్రయించాడు. దీంతో, ఆ పేద కుటుంబం హస్పిటల్ ఖర్చులకై ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని స్నేహాంజలి ఫర్ పూర్ ఆర్గనైజేషన్ సభ్యులు ఆరిలోవ విమ్స్ హాస్పిటల్‌లో ఉన్న తారకేస్ ని పరామర్శించి రూ.15, వేల నగదు ఆర్థిక సాయన్ని అందించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు కొత్తపల్లి కనకరాజు మాట్లాడుతూ, అవకాశం ఉన్నంత వరకు తమకు ఉన్నంతలో నిరుపేదలకు సహాయం అందించడమే తమ లక్ష్యం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు రవి, నల్లయ్య బోగేష్ పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు దగ్ధం

ప్రజాశక్తి-రోలుగుంట:పెరిగిన విద్యుత్ చార్జీలకు నిరసనగా సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో రోలుగుంట మండలం ఆర్ల పంచాయతీలో కరెంట్ బిల్లులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ, వివిధ రకాల చార్జీల పేరుతో కరెంట్ బిల్లులను తీవ్రంగా పెంచి వినియోగదారులకు ఇబ్బందులకు గురి చేస్తున్నార్నారు. 20 సంవత్సరాల క్రితం విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని, ఆ పోరాటంలో ఎంతో మంది అమరులయ్యారని గుర్తు చేశారు. ఇప్పటికైనా కరెంట్ చార్జీలు తగ్గించాలని, విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిమిడి పోతురాజు, రామారావు, నూకరాజు పాల్గొన్నారు.

బిల్లులు దగ్ధం చేస్తున్న సిపిఎం నేతలు

30 నుంచి సమరభేరి

ప్రజాశక్తి-యస్.రాయవరం:అధిక ధరలు, నిరుద్యోగం, విద్యుత్ భారాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 30వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమరభేరి పేరుతో ఆందోళన చేపడతామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సత్యన్నారాయణ తెలిపారు. సోమవారం అడ్డరోడ్ సెంటర్లో విద్యుత్ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ, సెప్టెంబర్ 4 వరకు జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపడతామని తెలిపారు. 29 నుండి 31 తేదీల్లో ప్రచారం, సంతకాల సేకరణ, ఒకటోతేదీన సచివాలయాల వద్ద ధర్నాలు, వినతిపత్రాలు సమర్పణ, నాలుగో తేదీన అన్ని మండల కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, చిన్న అప్పారావు, డానియల్ పాల్గొన్నారు.

పంట పొలాలకు నీరు విడుదల

ప్రజాశక్తి వడ్డాది :బుచ్చయ్యపేట మండలం మంగళాపురం ఆనకట్టు నీరును జడ్పిటిసి దొండా రాంబాబు సోమవారం విడుదల చేశారు. శిరిజం ఆనకట్టు నీటిని ఆర్ఎస్ ఛానల్ ద్వారా అప్పలరాజుపురం, మంగళాపురం, కుముం దానుపేట, విజయరామరాజుపేట తదితర గ్రామాలకు నీరుని అందించామన్నారు ఆయా గ్రామాల రైతుల సహకారంతో కాలువలో పూడికను తీసి. నీరు ప్రవహించే విధంగా చేశారని తెలిపారు. దీంతో పరిసర ప్రాంత గ్రామ రైతులు పంటలు పండించే అవకాశం ఉంటుందని అన్నారు ఈ ఆర్ఎస్ ఛానల్ ద్వారా నీరు ప్రవహించడానికి సహకరించిన ఇరిగేషన్ డిపార్టమెంట్ ఏఈఈ త్రినాధరావు, శాసన సభ్యులు కరణం ధర్మ శ్రీ సర్పంచులు యల్లపు విజయకుమార్, కంటే పద్మరేఖలు కృతజ్ఞతలు తెలిపారు.

నీటిని విడుదల చేస్తున్న జెడ్‌పిటిసి రాంబాబు

రహదారి నిర్మాణానికి వినతి

ప్రజాశక్తి-మాడుగుల:ప్రజలకు ఎంతో అవసరమైన ఘాట్ రోడ్, కింతలి రహదారి నిర్మాణం చేపట్టాలని వైసిపి నేతలు సోమవారం జిల్లా కలెక్టర్ రవి పఠాన్ శెట్టిను కలిసి విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ స్పందన కార్యక్రమానికి ఎంపిపి పెదబాబు, వైస్ ఎంపిపి రాజారామ్, జడ్పీటిసి రమణమ్మ, సేనాపతి గంగాధర్, మాడుగుల సర్పంచ్ కళావతి, కోడూరు పిఎ సిఎస్ అధ్యక్షులు గొల్లవిల్లి రాజేష్ పాల్గొన్నారు.

నేడు లేగదూడల ప్రదర్శన

ప్రజాశక్తి-మాడుగుల:.పొంగలిపాకలో ఈనెల 29న మంగళవారం లేగ దూడల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు వి.చిట్టి నాయుడు, కింతలి పశు వైద్యాధికారి పి.నరేష్ తెలిపారు. కింతలి వల్లాపురం పరిధిలోని అవురువాడ, కింతలి, కె వాల్లాపురం, జాలంపల్లి, పొన్నవోలు, పొంగలిపాక గ్రామ రైతులు ఏడాది లోపు జెర్సీ,హెచ్ఎఫ్ ,ఒంగోలు, ముర్ర జాతి దూడలను ప్రదర్శనకు తీసుకు రావాలని తెలిపారు.

సర్పంచ్‌గా సూరివేణి

ప్రజాశక్తి-యస్.రాయవరం:మండలంలో కొరుప్రోలు గ్రామ సర్పంచ్‌గా కర్రీ సూరివేణి బాధ్యతలు స్వీకరించారు. సోమవారం గ్రామ సచివాలయంలో గ్రామకార్యదర్శి రామలక్ష్మి సమక్షంలో సర్పంచ్‌గా బాధ్యతలు చెప్పటారు. ఇటీవల ఉపఎన్నికలలో 163 ఓటర్ల మెజారిటీతో గెలిపొందారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కిరపాటి గోపాలం పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన

ప్రజాశక్తి-గొలుగొండ:జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని గొలుగొండ మండలం చోద్యం జెడ్పీహెచ్ పాఠశాలలో హెచ్ఎం జి.రత్నాజీ, పిఇటి కుందూరు నూకరాజు ఆధ్వర్యంలో హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా సోమవారం విద్యార్థులు హాకీస్టిక్, హాకీ బాల్ ఆకారాలను ప్రదర్శించారు.

లోకేష్, చంద్రబాబులపై ఫిర్యాదు

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలిస్తున్న నారా లోకేష్, చంద్రబాబు నాయుడులపై చర్యలు తీసుకోవాలని వైసిపి సోషల్ మీడియా జిల్లా కోకన్వీనర్ బయలుపూడి నాగబాబు కోరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఏ రకంగా అయినా అధికారంలోకి రావాలని టిడిపి కుట్రలు పన్నుతుందని ఇందుకు పుంగునూరు, మాచర్ల, ఘటనలే దీనికి నిదర్శనం అని అన్నారు. కేసులు ఉంటే నామినేటెడ్ పదవులు ఇస్తామని నారా లోకేష్ పాదయాత్రలో టిడిపి కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు మాకిరెడ్డి రామకృష్ణ నాయుడు, సోషల్ మీడియా కో కన్వీనర్ చామంతులు సురేష్, పార్టీ మున్సిపాలిటీ కన్వీనర్ కర్రి శివ కుమార్, కో కన్వీనర్ సుర్ల మురళీకృష్ణ పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాశక్తి- రావికమతం:మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రావికమతం ఎస్ఐ ఉమామహేశ్వరరావు తెలిపారు. మండలంలో మరుపాక పంచాయతీ రాయవరం గ్రామంలో సారా విక్రయిస్తున్న రావి సత్తిబాబును అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. మద్యం తయారు చేసినా, విక్రయించినా వారిపై తగు చర్యలు తప్పవని, ఎంతటి వారినైనా చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని ఎస్ఐ ఉ హెచ్చరించారు.

నీటి చౌర్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్:నాతవరం మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో ఇంటింటికి కుళాయిలకి 50 మంది వైసిపికి చెందిన వారు మోటార్లు ఏర్పాటు చేసుకొని నీటి చౌర్యానికి పాల్పడుతున్నారని, దీంతో మిగిలిన వారికి తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర తెలిపారు. సోమవారం ఆర్డీవో జయరాంకు వినతిపత్రం అందజేశారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ, నాతవరం 10, 11 వార్డు ఇందిరమ్మ కాలనీలో 220 మంది కుటుంబాలు జీవిస్తున్నారన్నారు. ఇంటింటికి తాగునీటి కుళాయిలకు వైసిపికి చెందిన సుమారు 50 మంది ఇళ్ల యాజమానులు వారి ఇంటి వద్ద మంచినీటి కుళాయిలకు మోటార్లు ఏర్పాటు చేసుకున్నారన్నారు.



రోగికి జాగ్రత్తలు చెబుతున్న వైద్యులు

పలు చోట్ల వైద్యశిబిరాలు

ప్రజాశక్తి- రావికమతం:పేద ప్రజలకు ఉచిత వైద్యాన్ని గ్రామ స్థాయిలోనే అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిదేనని గుడివాడ సర్పంచ్ గుమ్మాల శంకర్రావు కొనియాడారు.. మండలంలో గుడివాడ పంచాయతీ మట్టవారనీపాలెం గ్రామంలో ఫ్యామిలీ ఫిజిషియన్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రావిక మతం పిహెచ్సి వైద్యులు డాక్టర్ దుర్గాప్రసాద్ సుమారు 120 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను సరఫరా చేశారు. గ్రామస్థాయిలోనే ఉచిత వైద్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

యస్.రాయవరం:ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందని పెనుగొల్లు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి రాజేశ్వరి అన్నారు. సోమవారం గెడ్డపాలెం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం (కుటుంబ వైద్యుడు కార్యక్రమం)లో భాగంగా హెల్త్ వెల్నెస్ సెంటర్లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రోగులకు పరీక్షలు చేసి మందులు ఉచితంగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్హెచ్పి ప్రశాంతి, ఏఎన్ఎం అమ్మాజీ, ఆశా కార్యకర్తలు లక్ష్మమ్మ, కన్నమ్మ 104 సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షిస్తున్న వైద్యురాలు



పింఛన్ల మంజూరు

ప్రజాశక్తి-రోలుగుంట:మండల పరిషత్ కార్యాలయంలో చోడవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో సోమవారం నూతన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మండలంలో 16 సచివాయల కేంద్రాల పరిధిలో ఉన్న వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పింఛన్లు మంజూర య్యాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్రంశెట్టి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ శ్రీనివాసరావు, ఎంపిడిఓ ప్రభాకరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మశ్రీ